## గుంతల మయంతో అస్తవ్యస్తంగా మారిన ప్రధాన రహదారులు

**ఎం సి పి ఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



మంచిర్యాల జిల్లా:నేటి ప్రభాతా సూర్య. జులై 29:

బెల్లంపల్లి: మంగళవారం ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి లో ఏరియా హాస్పిటల్ నుండి మొదలుకుంటే కొత్త బస్టాండ్ వరకు రోడ్డు గుంతలతో బెల్లంపల్లిలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు కొనసాగుతుందని, సంవత్సర కాలంలో మూడు నెలలు మాత్రమే రోడ్డు సక్రమంగా ఉంటుందని, తాత్కాలికంగా మట్టి పోసి నింపడమే తప్ప రోడ్డుకు శాశ్వత పరిష్కారం మాత్రం చేయడం లేదని, రోడ్డు ఇలా గుంతలు పడడం వల్ల ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయి కాళ్లు చేతులు విరగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతున్నాయని, దీనివల్ల ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఒకసారి బెల్లంపల్లి లో ఉన్న అధికారులు అందరూ కూడా వారి వారి గవర్నమెంట్ వాహనాలలో తిరగకుండా ఒకసారి మంచి మనసు చేసుకొని ద్విచక్ర వాహనాల మీద వెళ్తే ప్రజల బాధ వారికి అర్థమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే స్పందించి ఏరియా హాస్పిటల్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొత్త రోడ్డును వేయించి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడాలని, అదేవిధంగా రోడ్ల ఊడువక దుమ్ము, దూలి, కండ్లలో పడి ప్రజలు ఇబ్బందులు ఎదురుకొంటున్నారని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులా వుడిపించి ప్రజలకు ఇబ్బంది కలగకుండ చూడాలని ఎం సి పి ఐ యూ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తొగరి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



మంచిర్యాల జిల్లా, జూలై 29 (నేటి ప్రభాతా సూర్య):

మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పాత మంచిర్యాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళాశక్తి భవన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించి వారిని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోపే పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఈ విధి చర్యలు మహిళల శ్రేయస్సు మరియు సామాజిక భద్రతను ముందుండి నడిపించనున్నాయని ఆయన స్పష్టంచేశారు.

## అక్రమ ఇసుక రవాణ రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు



చింతపల్లి, నేటి ప్రభాత సూర్య (జూలై29)

ప్రభుత్వ విధించిన నియమ నిబంధనలు అక్రమ ఇసుక రవాణా చేసే వారికి పట్టడం లేదు. సమీపంలోని వాగుల నుండి అనుమతులు లేకుండా పోలీస్,రెవిన్యూ అధికారుల కన్నుగప్పి అక్రమంగా ఇసుక రవాణా చేసి కొందరు కేటుగాళ్లు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, ప్రభుత్వ అవసరాల కోసం అంటూ సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తేదీ 29 మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చింతపల్లి మండలం సాయి రెడ్డి గూడెం గ్రామ శివారులో ఎస్సై తన సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహిస్తుండగా ఆ సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు కంటబడ్డాయి. పట్టుకొని విచారించగా వాటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని తేలిపోయింది. ట్రాక్టర్ నెంబర్లు 1) ఏపీ21 బిహెచ్00222,

2) న్యూ హొలాండ్ ట్రాక్టర్ 6020 గల ట్రాక్టర్లను పట్టుబడి చేసి డ్రైవర్లు, ఓనర్ల మీద కేసు నమోదు చేశారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి హెచ్చరించారు.

## సేవ యువత ఫౌండేషన్ ఔదార్యం

**పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణీ**

కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, పెన్నులు పంపిణీ చేసిన సేవ యువత ఫౌండేషన్ సభ్యులు ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని జంగా పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ తరపున ఉచితంగా నోట్బుక్స్, స్కూల్ బ్యాగ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూతనియడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాల ,కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాతా సూర్య. జులై 29:

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలో, లయన్స్ క్లబ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనని హాస్పిటల్, శాంభవి ఐ విషన్ సెంటర్ తమ విలువైన సహకారం అందించారు. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రసిద్ధ వైద్యులు డా. జగదీష్ నాయుడు, ఎంబిబిఎస్ , ఎమర్జెన్సీ ఫిజీషియన్, అంజయ్య, కంటి వైద్య నిపుణులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 350 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వారికి అవసరమైన ఉచిత మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ అరుణ సుందరి అధ్యక్షురాలు, లయన్ ఆదర్శ్ వర్ధన్ రాజు కార్యదర్శి, లయన్ డి. నారాయణ రావు,లయన్ కె. నర్సయ్య, లయన్ తిరుపతి రెడ్డి, లయన్ జయచందర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నీలు, పాఠశాల సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం




విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన పెంపు చేయడమే కాక, సమాజసేవ పట్ల దృక్పథాన్ని మరింత బలపరిచిందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## చిర్రకుంటలో 60 రేషన్ కార్డుల పంపిణీ



### గత ప్రభుత్వంపై మండిపడ్డ నేతలు పేదల పక్షాన కాంగ్రెసే: నాయకులు

మందమర్రి, జూలై 29 (నేటి ప్రభాతా సూర్య):

మంగళవారం రోజు చిర్రకుంట గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గౌరవ మంత్రి వివేక్ వెంకటస్వామి గారు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ గార్ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మొత్తం 60 రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.

కార్యక్రమంలో మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు, కొప్పుల రాములు, అత్తి పోశయ్య, దుర్గం సుధాకర్, కామెర బాలయ్య, మెండె మహేందర్, ఉప్పులపు భూమయ్య, పంచాయతి కార్యదర్శి రమేష్, స్థానిక రేషన్ డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా కనీసం ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. కేవలం హామీలతో మోసగించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యాక్రమాన్ని విజయవంతం చేశారు.

## తండ్రి, తనయులను ఘనంగా సత్కరించిన తెలుగు సాంస్కృతి సాహితీసేవ ట్రస్ట్





చింతపల్లి. జూలై 29

చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన గ్రంథ రచయిత ముంజంపల్లి సోమ బ్రహ్మాచారి, అతని కుమారుడు సూక్ష్మ కళాకారుడు ముంజంపల్లి శివ రామాచారి తండ్రి తనయులకు ఒకేసారి తెలుగు సాంస్మృతి సాహితి సేవ ట్రస్ట్ ద్వారా అరుదైన గౌరవం లభించింది. చిన్న చిన్న పనులు చేసుకుంటూ వారు కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు. వారి కుల వృత్తి( ఇత్తడి, రాగి, వెండి, బంగారం ) లోహ శిలిపి పనులు చేసుకుంటూ కళా నైపుణ్యంతో పాటు, గ్రంథ రచనలు విశ్వకర్మ వ్రతకల్పం, సోమ శతకంలాంటి గ్రంథాలను రచన చేస్తూ ముందుకు వెళ్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అదేవిధంగా వారి కుమారుడు ముంజంపల్లి శివ రామాచారి విద్యుత్ కార్యాలయంలో కాంట్రాక్టర్ ఉద్యోగం చేస్తూ వృత్తితో పాటు తన కళా నైపుణ్యంతో ప్రయోగాలు చేస్తూ, అతి చిన్న శివ లింగాన్ని , 0.5 ఎంఎం తెలంగాణ అమరవీరుల స్థూపం 0.5 పెన్సిల్ మొనపై గణపయ్య విగ్రహం ,పెయింటింగ్ డ్రాయింగ్ ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంటున్నాడు. వీరి కళ నైపుణ్య విషయాన్ని తెలుసుకున్న తెలుగు సాంస్మృతి సాహితీ సేవ ట్రస్ట్ ఇంటర్నేషనల్ బెంగళూరు వారు తండ్రి తనయులను గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తండ్రి,తనయులను బెంగళూరులోని ఇంటర్నేషనల్ అవార్డు కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా తెలుగు సాంస్మృతి సాహితి సేవా ట్రస్ట్ వారు 2025 కుగాను జాతీయ అవార్డు కోసం జూలై 27న ఆహ్వానం పంపించారు. ఈ సందర్భంగా ఓకే వేదికపై తండ్రి రచయిత, ముంజంపల్లి సోమ బ్రహ్మాచారి, తనయుడు సూక్ష్మ కళాకారుడు ముంజంపల్లి శివ రామాచారి ని బెంగళూరు లో వేలాదిమంది కళాకారుల మధ్య ఘనంగా సత్కరించి జాతీయ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహితీ సంస్మృతి ట్రస్ట్ అధ్యక్షులు, డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, అయోధ్య రాముల వారి స్వర్ణ పాదుకల రూపశిల్పి డాక్టర్ పిట్టంపల్లి రామలింగా చారి, ఇంటర్నేషనల్ ఎక్సెన్సివ్ అవార్డు గ్రహీత మోహన్ రావ్ శర్మ స్థపతి వివిధ రంగాల కళాకారులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై ప్రతి ఒక్క కళాకారున్ని అభినందించారు. చిన్న వయసులో సూక్ష్మ కళా రంగంపై ఆసక్తి చూపుతున్న శివ రామాచారిని కళావేదికపై ప్రతి ఒక్కరు చప్పట్లతో అభినందించారు. ఇలాంటి తండ్రి తనయులు మన చింతపల్లి మండలానికి చెందినవారు కాబట్టి మండల ప్రజలు హర్షద్వానాలు తెలియజేస్తున్నారు.

## కాసిపేట గురుకులంలో 31న ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు



మంచిర్యాల జిల్లా, జూలై 29:

బెల్లంపల్లిలోని కాసిపేట బాలుర గురుకుల విద్యాలయంలో ఈ నెల 31న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అన్ని అవసరమైన విద్యాసంబంధిత ధ్రువపత్రాలు మరియు ఆధార్ కార్డుతో కలాశాలలో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఆయన సూచించారు. 10వ తరగతిలో వచ్చిన మార్కులు మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ను ఆధారంగా తీసుకొని సీట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు..

## దండేపల్లిలో పులుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



మంచిర్యాల జిల్లా, జూలై 29 (నేటి ప్రభాతా సూర్య):

అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం దండేపల్లి మండలంలోని గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పులుల పరిరక్షణపై అవగాహన కల్పించే నాటకం ప్రదర్శించారు. చిన్నారులు పులులు, అటవీ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య మాట్లాడుతూ, పులులు ప్రకృతిలో సమతుల్యతను నిలుపుకునేందుకు కీలకంగా ఉన్నాయని పేర్కొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతగా ఆయన పిలుపునిచ్చారు."పులుల కాపాడటం అంటే ప్రకృతిని కాపాడటమే" అని హెచ్ఎం బుచ్చయ్య వివరించారు.

## డిప్యూటీ సి ఏం కాన్వాయ్ని అడ్డుకున్న బీజేపీ నేతలు



నేటి ప్రభాత సూర్య(జూలై 29)

రాష్ట్ర డిప్యూటీ సి ఏం బట్టి విక్రమార్క కాన్వాయ్ ని బీజేపీ నేతలు అడ్డుకున్నారు. మంగళవారం యాలాల మండలం దౌలపూర్ లో రూ. 200కోట్ల తో ఇంటిగ్రెడెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి తాండూరు వస్తుండగా కాగ్నా బ్రిడ్జి పై ఇటీవల పడిన రాంధ్రన్ని పరిశీలన చేయాలని బీజేపీ నేతలు అడ్డుకున్నారు. పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి కొడంగల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దింతో పోలీసులు నాచించాలని బీజేపీ నాయకులు నిరసన చేశారు. నిరసన చేపట్టిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, సాహు శ్రీలత, పటేల్ విజయ్, కృష్ణ ముదిరాజ్, భద్రశ్వర్, తదితరులు ఉన్నారు.

## బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు

- ఆఖరిడ్రామాగా ఆర్డినెన్స్
- చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసి చేతులు దులిపేసుకునే ప్రయత్నం.
- స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే బీసీలతో చర్చలు.
- బి.ఎస్.పి చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య



చింతపల్లి, నేటి ప్రభాత సూర్య(జూలై 29)

42శాతం రిజర్వేషన్ కోటా విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి గొంతు కోస్తుందని బి.ఎస్.పి పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కోటా విషయంలో చట్టబద్ధత కల్పించకుండా కేవలం ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఆర్డినెన్స్ ద్వారా సమస్య పరిష్కారం అయితే అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలతో పాటు అసెంబ్లీ మరియు పార్లమెంటులో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42శాతం బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు.

అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 42 శాతం బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9 లో చేర్చలేము అన్న మాటలను ముదిగొండ మొగులయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేనప్పుడు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ప్రశ్నించారు .లి10 శాతం లేని అగ్రవర్ణాలకి 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరు అని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ లను ఓట్ల కోసం వాడుకోవడం తప్ప వాళ్లకు ఎలాంటి మేలు చేయవని ఆరోపించారు. బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ లు అభివృద్ధి చెందాలంటే కేవలం బి.ఎస్.పి తోనే సాధ్యమని, గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీసీలకు 70 సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బి.ఎస్.పి మాత్రమే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బహుజన వర్గాలు మేల్కొని వాళ్ళ అభివృద్ధి కోసం సంఘటితమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్, చింతపల్లి మండల నాయకులు రామావత్ రమేష్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


## గొర్రెలు, మేకల కు టీకాలు తప్పనిసరి

- పశుసంవర్ధక అధికారి మధుసూదన్ రావు
- గొర్రె కాపర్ లందరూ సద్వినియం చేసుకోవాలి
- పశు వైద్యురాలు డాక్టర్ రేఖ



**యాచారం నేటి ప్రభాత సూర్య జులై(29 ):**
గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశుసం వర్ధక అధికారి మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలో గాండ్ల గూడ, మొగుళ్ళ వంపు గ్రామాలలో యాచా రం వెటర్నరీ డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు ఈ వ్యాధి గొర్రెల, మేకలకు ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. ప్రారంభం లోని ఈ వ్యాధిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జంతువులలో అధిక జ్వరం, పుండ్లు, శ్వాస తీసుకోక పోవడం వల్ల నీలి నాలుక వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఏడు మంది రైతులు, గొర్రెలు 534, మేకలు 59 మొత్తం 593 గొర్రె మేకలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం జరిగింది. ప్రతి గ్రామములో ఈ కార్యక్రమాన్ని గొర్రె కాపరులందరూ సద్వినిగం చేసుకోవాలని కోరారు. పశు వైద్యులు వినారెడ్డి, వి శివాని, వసంత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి





**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 29)**
భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంస్థల కార్యశాల ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ హాజరయ్యారు. రాజభూపాల్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల్ పరిధిలో అత్యధిక ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని ఎంపీపీ, జడ్పిటిసి గెలిపే దేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై పనిచేసి రంగారెడ్డి జిల్లా జడ్పీ పి స్థానాన్ని కైవసం చేసుకోవాలని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్ల, మండల, బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి,పో రెడ్డి అర్జున్ రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్,బోజి రెడ్డి , ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, జక్కా రవీందర్ రెడ్డి, నిట్టు శ్రీశైలం,దండే శ్రీశైలం,దొండ రమణా రెడ్డి, మొగిలి గణేష్, బిజెపి జిల్లా మండల, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు పాల్గొనడం జరిగింది.

## పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**తాండూరు, జూలై 29 :**
పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీస్,దళిత,ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన శిలా పాలకం ముందు కెవిపిఎస్,వ్యాకాస ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ
యాలాల మండలం చెన్నారం గ్రామానికి చెందిన తాల్రపల్లి అశోక్,సర్వే నంబర్ 73, విస్తీర్ణం 1:20 గుంటల భూమి, కొనిగిరి చంద్రప్ప,కొనెగేరి మాదిరప్ప,దౌలపూర్ రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 73/5/3 విస్తీర్ణం రెండెకరాలు భూమి ని ప్రభుత్వం గత 50 సంవత్సరాల క్రితం నుండి దళిత కుటుంబాలకు సాగు చేసుకుని జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడం జరిగింది.ఇట్టి భూమిలో కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా స్థానిక తాహ సిల్దారు జెసిబిల సాయంతో తవ్వి శిలాఫలకం కట్టించడం జరిగిందన్నారు. దళిత రైతులకు సమాచారం ఇవ్వకుండా శిలాఫలకం కట్టించి భూమిని గుంజుకోవాలని చూస్తున్న తహసిల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారంగా భూమికి భూమి ఇవ్వాలని అదేవిధంగా ఎకరానికి రైతుకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి యాలాల తాహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోనగిరి వెంకటమ్మ,కొనెగేరి రాములమ్మ,కొనెగేరి చంద్రప్ప,కోనేగేరి మాధరప్ప,కోనేగేరి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు లెక్కచేయని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఫార్మాసిటీ భూసేకరణలో అవార్డు జారీ ప్రకటించటం అబద్ధం
- హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న ఆర్డిఓ అనంతరెడ్డి
- ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ కవుల సరస్వతి ఆరోపణ

**యాచారం నేటి ప్రభాత సూర్య (జులై 29):**
ఫార్మాసిటీ భూ సేకరణలో నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి ఓ దినపత్రికకు చెప్పటం అసత్య ప్రచారమని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకురాలు కవుల సరస్వతి ఖండించారు. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎకరాకు 8 లక్షలు జమ చేసింది. రైతులు అంగీకరిస్తే పరిహారము మరింత పెంచే అవకాశం ఉందని అబద్ధ ప్రచారాన్ని రైతులను మోసం చేయడమే పనిగా ఉందన్నారు. అవార్డు జారీ అయిన భూములను మా స్వాధీనంలోనే ఉన్నట్లు ప్రకటించడం ద్వారా రైతులకు నష్టం కలిగించే ప్రభుత్వం ఓ కుట్ర జరుగుతుందన్నారు. హైకోర్టులో వేసిన కేసులో 12 మంది మేడిపల్లి, కురుమిద్ద రైతులు అవార్డు వేసిన కేసులో సవాల్ చేస్తూ అవార్డులను రద్దు చేశారు. మిగతా కేసుల్లో భూమిని స్వాధీనపర్చుకోవద్దు. కోర్టు ఆదేశాలు ఉండగా, భూమి మాదే అని, మా స్వాధీనంలో ఉన్నట్లే అని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి చేసిన ప్రకటనను హైకోర్టును ధిక్కరించినట్లేనని అన్నారు. కానీ భూములని రైతుల నుండి తీసుకోకూడదని కోర్టు ఆదేశాలు ఉన్నాయి. పట్టా భూములు ఆన్లైన్లో ఎక్కించాలని, రైతు భరోసా, రైతు బీమా వర్తింపచేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయన్నారు. ఆ ఆదేశాలను పాటించకుండా ప్రభుత్వ రెవిన్యూ అధికారులు పనిగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే విధంగా ఉందన్నారు. ప్రభుత్వానికి చట్టాల పైన, కోర్టుల పైన గౌరవం లేకుండా పోయిందని ఆమె విమర్శించారు. ఫార్మా రైతులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన భూములు సాధించే వరకు పోరాటాలు చట్టబద్ధంగా నిర్వహించాలని కోరారు.

## మూతివాపు టీకాలు గొర్రెలకు తప్పనిసరిగా వేయించాలి

జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ మదుసూదన్.

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 29)**

జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ మధు సూదన్ గొర్రెలలో మూతివాపు టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామంలో గొర్రెల మూతివాపు టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అ తరువాత యాచారం మండలం మొగుళ్ళవంపు, మంచాల మండలం ఆగాపల్లిలో మూతివాపు టీకాల కార్యక్రమంలో తనిఖీ చేసారు. మూతి వాపు గొర్రెలలో వచ్చి వైరస్ వ్యాది దోమల ద్వార వ్యాప్తి చెందుతుందని, నిర్లక్యం చేస్తే గొర్రెలలో మరణాలు కుడా సంభవించే అవకాశం ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వం అద్వరంలో ఉచిత టీకాలను తప్పనిసరిగా గొర్రెలకు వేయించుకోవాలని తెలిపారు. మూతివాపు సోకిన గొర్రెలు విపరీతంగా జర్వం రావడమే కాకుండా, నోటిలోపల పుండ్లు రావడం, నాలుక నీలిరంగులోకి మారడం, సొల్లు రావడం, కాళ్ళలో నొప్పులు రావడం, మేత ఆరగక పోవడం వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉంటుందని తెలిపారు. దోమల ద్వార వ్యాప్తి చెందుతుంది కావున, గొర్రెలమంద చుట్టు పొదలు, చెట్లు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, అలాగే గాలి వీచే ఎత్తు ప్రాంతంలో మం



దను ఉంచాలి. సాయంత్రం వేళలో వావిలాకు పొగ పెట్టడం ద్వార దోమ కాటు తక్కువ కావడంతో పాటు మూతివాపు తక్కువగా వస్తుందని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకొక్కసారి నట్టల నివారణ మందు వేయించడం ద్వార, రోగనిరోదక శక్తి పెరుగుతుందన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలో 2700 గొర్రెలకు యచారం మండలంలో 1500 గొర్రెలకు మంచాల మండలములో 1100 గొర్రెలకు టీకాలు వేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం సహాయ సంచాలకులు డాక్టర్ వసంతకుమారి, వెలిమినేడు పశు వైద్యాధికారి డాక్టర్ ఆనందరెడ్డి, యాచారం పశు వైదా అదికారి డాక్టర్ రేఖా, మంచాల పశువైద్యాధికారి డాఎక్టర్ సుధ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో గెలుపు కోసం పల్లె పల్లెకు గడపగడపకు బిజెపి



బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి ఆగస్టు నెలలో పల్లె పల్లెకు, గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదని, రాబోయే రోజులన్నీ బిజెపి పార్టీకి అనుకూలమని పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. మోడీ సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి నాయకులు కరివేద మైపాల్ రెడ్డి, ఆడిచర్ల రాజు, మాడ వెంకట్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, ముత్యాల జగన్ రెడ్డి, విలాసాగరం రామచంద్రం, ఏలేటి చంద్రారెడ్డి, హరికాంతం అనిల్ రెడ్డి, పుల్లెల రాము పాల్గొన్నారు.

## తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెఘా హెల్త్ క్యాంప్



**యాచారం -నేటి ప్రభాత సూర్య (జులై 29)**
యాచారం మండలం మాల్ గ్రామంలో తత్వ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దాదాపు 150 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించి వారికి మందులు పంపిణీ చేశారు.ఉచితంగా బి పి, షుగర్ లాంటి వ్యాధులకు టెస్ట్ లు చేసారు. మాల్ ప్రాంత ప్రజలకు పేద ,బీద వారికి చిన్న చిన్న వ్యాధుల కోసం నగరాలకు వెళ్ల వెలిసిన అవసరం లేదని తత్వ హాస్పిటల్ యజమానులు తెలిపారు .అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేసి జబ్బులు రాకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్ లో టైఫైడ్ ,డెంగ్యూ జ్వరాలు రాకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తత్వ హాస్పిటల్ డాక్టర్ లు ఎం.డి కె. విశ్వనాద్,కార్డియాలజిస్ట్ డాక్టర్ దినేష్ , డాక్టర్ సి సుమలత, హాస్పిటల్ ఎండి ప్రణీత సిబ్బంది రమేష్ రానా, నాగేష్ ,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మానస దేవి ఆలయానికి భక్తుల తాకిడి





**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
ఖాసింపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన పరమశివుడి మానస పుత్రిక మానసా దేవి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. నాగ పంచమి రోజున సర్ప జాతికి విశేష పూజలు అభిషేకాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు అమర్నాథ్ శర్మ తెలిపారు. అనంతరం భక్తులు 108 జంట నాగ లింగాలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. మహిమాన్విత కలిగిన మానస దేవిని భక్తులు దర్శించుకున్నారు. పుట్టల వద్దకు మహిళలు చేరుకొని పసుపు, కుంకుమ, పాలు పోసి మొక్కులుచెల్లించుకొని,ప్రదక్షిణాలుచేసిఎల్లవేళలాకాపాడాలని వేడుకొన్నారు.

# కప్పాడులో కదం తొక్కిన ఎర్రదండు

**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై 29)**

గ్రామంలో పేదల సాగు చేసుకుంటున్న మిగులు భూమిని ప్రజలకు పంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. మంగళవారం భూమిని సాగు చేసుకుంటున్న రైతులను సందర్శించి ట్రాక్టర్ తో దున్ని మక్కా పంట విత్తనాలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా కాస్తులో ఉండి సాగు చేసుకుంటున్న పేద ప్రజలు వందలాదిగా కదిలి వచ్చారు. దాంతో కప్పాడు లోని మిగులు భూముల్లో ఎర్రసైన్యం కవాతు తొక్కింది. హక్కులు కల్పించే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర జిల్లా నాయకత్వం కప్పాడు భూ పోరాటానికి మద్దతు పలికింది. వందల ఎకరాలు భూములు బినామీల పేరుతో కాజేయాలనుకుంటున్న భూస్వామి కోరలు పీకింది ఎర్రజెండా అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో పేదలు భూముల్లో గర్జించారని కోర్టులు పేదల పక్షమే తీర్పునిచ్చాయని గుర్తు చేశారు. అడుగడుగునా కోర్టు తీర్పుల సైతం అడ్డుకునేందుకు భూస్వామి బుచ్చిరెడ్డి చేసిన విశ్వప్రయత్నాలను ఎర్రజెండా తిప్పి కొట్టిందన్నారు. చివరకు అన్ని న్యాయ స్థానాల్లోనూ పేదలకే న్యాయం జరిగిందన్నారు. ఈ భూములు పేదలకే దక్కుతాయని, రాష్ట్ర ప్రభుత్వం హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గైరాన్, సీలింగ్, భూములను భూభాకాసురులు కాజేయాలని చూస్తున్నారని అన్నారు. ఇండ్ల స్థలాలను వదలడం లేదని మండిపడ్డారు. విలువైన భూములపై కన్నేసిన భూస్వామ్య పెట్టుబడి దారులకు ఎర్రజెండా అడ్డుకట్ట వేస్తుందని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వంలో భూ పోరాటాలు కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. అందుకు రైతాంగం కదలి రావాలని తెలిపారు. కప్పాడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేవరకు విశ్రమించేది లేదని తెలిపారు .

ఎందరో పోరాటాల త్యాగ ఫలితమే విజయం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కృష్ణమూర్తి, పోచమని జంగయ్య, అడివయ్య నాయకత్వంలో కప్పాడు భూములను వెలికి తీయడం జరిగిందని సీపీఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తెలిపారు. ఎందరో నాయకుల పోరాటాల త్యాగ ఫలితమే నేడు భూ పోరాట విజయం సాధించిందని తెలి



పారు. భూస్వామి బుచ్చిరెడ్డి ఆధీనంలో ఉన్న100 ఎకరాల ప్రభుత్వ మిగులు భూములుగా వెలికి తీశామన్నారు. 1989 నుంచి ఇప్పటి వరకు జరిగిన భూ పోరాట తీరుతెన్నులను వివరించారు. 89 లోనే సీలింగ్ భూమిగా తేల్చిందన్నారు. 1990 నుంచి భూమాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు భూ పోరాటం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ భూభారతంలో అనేకమంది కేసులకు పాలై జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. అయినా భూ పోరాటాన్ని వెనకడుగు వేయలేదన్నారు. భూస్వామి పేదలపై వేసిన ప్రతి కేసులోనూ విజయం సాధించామని తెలిపారు. కోర్టులు కూడా పేదల పక్షాన నిలిచాయన్నారు. ఇంకా ఎన్నాలైనా హక్కులు సాధించే వరకు కూడా విశ్రమించేది లేదని చెప్పారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, భాస్కర్,రాం చందర్, కె జగన్, జగదీష్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి జగన్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, మండల నాయకులు నరసింహ్మా, రమేష్, ఇందిర, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి ఏల్లేశ, గ్రామ కార్యదర్శి



ప్రభుదాస్, శాఖ కార్యదర్శిలు విగ్నేష్, రాజశేఖర్, మహేష్, నాయకులు ఆశీర్వాదం, యాదయ్య, స్వామి, దాసు, బిక్షపతి, నరసింహ, సంజీవ, రవి, సురేష్, శ్రీనివాస్, ఆనంద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

